# అడల్ట్స్ ఓన్లీ కథ



# ముత్యాలవాన

టైము పదకొండుంపావు దాటుతోంది.

సుధ మంచం మీద బోర్లా పడుకుని తెరిచివున్న కిటికీ లోంచి బయట జాలువారుతున్న వెన్నెలని చూస్తూ ఆలోచిస్తోంది.

ఇంకాస్సేపటిలో పక్కగదిలోంచి అతనీ గదిలోకి వస్తాడు.

బయట లాన్లో పచ్చ గడ్డి మీద వెన్నెల పరచుకున్నంత సహజంగా వచ్చి సుతిమెత్తగా.. సుకుమారంగా.. తనమీద వాలిపోతాడు.

మంచు తాకిడికి వంగే గడ్డిపూవులా తను సర్దుకుంటుంది.

అతని చేతులు మెత్తని తన నడుమ్మీద సరిగమలు వాయిస్తాయి.

అతని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు తన మెడ ఒంపులో గిలిగింతలు పెడతాయి.

తనకి తెలియకుండానే తన శరీరంలో ఏవో గమకాలు మొదలౌతాయి.

ఇద్దరి మధ్యా మౌనం మంత్రమవుతుంది.

అతని పెదవులు మెడ ఒంపు లోంచి పైకి జరిగి బుగ్గల్ని తాకుతూ వచ్చి తన పెదవుల్ని అందుకుంటాయి.

అతని చేతులు తన శరీరాన్ని శృతి చేస్తూనే బంధానికి అడ్డుగా వున్న బంధనాలని తొలగించే పనిలో బిజీగా వుంటాయి.

'కోరిక' అతని కళ్ళలో కెంపైతే...

'తమకం' తన బుగ్గలో మందారమౌతుంది!

శరీరాలు సూదంటురాళ్ళలా రాజుకుంటాయి.

తను ప్రకృతీ, అతను పురుషుడూ అయి ఇద్దరూ కలిసి వెన్నెల విహారం తనివి తీరా చేస్తారు.

మనసూ, శరీరం రెండూ సమంగా స్పందించే స్త్రీ, పురుషుల కలయిక అపూర్వం.. అపురూపం!

మరి.. తనకెందుకింకా ఇలా అనిపిస్తోంది?!

అసంతృప్తిగా.. అసంపూర్ణమన్నట్లుటుగా?!


తమ మధ్య ఈ 'దగ్గరితనం' సరిపోదన్నట్లుగా.. ఇంకా ఏదో కావాలన్నట్లుగా...

ఆలోచనల్లోంచి బయటికి వచ్చి తల విదిల్చింది సుధ.

తనూ సాకేత్ ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు. పెళ్ళయ్యాక కూడా ప్రేమించుకుంటూనే వున్నారు.

ఏ విషయమైనా అరమరికలు లేకుండా మాట్లాడుకునే స్వేచ్ఛ, అలవాటు ఇద్దరికీ మొదటి నుంచీ వుంది.

తనలో రగులుకుంటున్న ఈ అసంతృప్తి



**ఆకునూరి మురళీకృష్ణ**

గురించి అతనితో చర్చిస్తే?

తప్పకుండా అతని సైకాలజీ పరిజ్ఞానాన్నంతా ఉపయోగించి ఆలోచించి ఏదో ఒక రీజనింగ్ చెబుతాడు. కానీ తనకే అడగాలని లేదు.

తామిద్దరికీ ఒకరంటే ఒకరికి ప్రేమ వుంది.

ఒకరి పట్ల ఒకరికి ఆకర్షణ వుంది.

అల్లరి పెట్టే వయసుంది.

అనువైన ఏకాంతం వుంది.

అన్నీ వుండీ, అనుభవిస్తూ కూడా తనకింకా ఇలా అనిపిస్తోందంటే అందుకు కారణం మొనాటనీ అయి వుండాలి!

ఆలోచిస్తుంటే సుధకెంతో ఆశ్చర్యంగా అనిపించింది.

పెళ్ళై ఏడాదైనా పూర్తికాలేదింకా... అప్పుడే తనకీ అనుభవం అంత మొనాటనస్‌గా అయిపోయిందా?!

కాదు.. కానే కాదు!

'ఇంకా ఏదో వుంది.. తన బుర్రకందని రీజనింగ్ ఇంకా ఏదో ఇందులో వుంది. తనూ సాకేత్ తెలుసుకోవాల్సిన రహస్యమింకా ఏదో వుంది' చాలా బలంగా అనిపించింది సుధకి.

గది గుమ్మం బయట అడుగుల చప్పుడు తాలూకు అలికిడి అయింది.

సాకేత్ వస్తోన్న సవ్వడి.

రోజూ ఆమె శరీరాన్నీ మనసునీ అసంకల్పితంగా శృంగారయాత్రకి సిద్ధం చేసే అడుగుల సవ్వడి.

కానీ ఈ రోజెందుకో అందుకామె సిద్ధం కాలేకపోతోంది.

వచ్చేస్తాడు సాకేత్.

తన పక్కలో దూరి.. తన శరీరాన్ని కవ్వించి.. తనకి మైకం కమ్మించి.. గుండె మీదెవరో మృదంగం వాయిస్తున్నట్టుగా గుండె కొట్టుకునే శబ్దం పైకే వినిపిస్తోందామెకి.

అతనొచ్చి తన పక్కన చేరకముందే మంచం మీద లేచి కూర్చుంది గబుక్కున ''అయిందా ప్రాజెక్ట్ రిపోర్ట్'' అంటూ.

అతను కొద్దిగా ఆశ్చర్యపోయినట్లుగా ఆమె వంక చూసాడు.

''బోర్ కొట్టిందా?'' అన్నాడు ఏదో అర్థమైనట్లుగా.

''ఊహూ..''

''మరెందుకలా వున్నావ్?''

''ఏం లేదు. ఏదో ఆలోచిస్తున్నాను'' అంది సుధ.

''ఏమైంది సుధా.. ఏనీ ప్రాబ్లెమ్?'' అంటూ ఆమెకి దగ్గరగా వస్తూ లైట్ స్విచ్ ఆన్ చేసాడు.

అప్పటిదాకా బెడ్‌లైట్ వెలుగులో మసక చీకటిగా వున్న గదిలో తెల్లగా పరుచుకుంది ట్యూబ్ లైట్ వెలుతురు.

ఆ వెలుగుని చూస్తుంటే సుధకెందుకో రిలీఫ్‌గా అనిపించింది.

సాకేత్‌కేసి చూస్తూ నెమ్మదిగా నవ్వింది.

''ఏం లేదు.. నిద్ర రావడం లేదంతే..'' అంది.

ఆమె నవ్వడంతో సాకేత్ రిలీఫ్‌గా ఫీలయ్యాడు.

''నిద్ర రాకపోతే సంతోషించాలి గానీ దిగులు పడడమెందుకు?'' నవ్వుతూ అన్నాడు ఆమె పక్కనే కూర్చుంటూ.

సుధ కూడా నవ్వింది.

''వస్తోన్న నిద్రని పోగొట్టడానికీ రాని నిద్రని రప్పించడానికీ నాకు తెలిసిన విద్యాకటుంది''

అతని చేతులు లైటు స్విచ్ వైపు కదులుతుంటే..

''లైటార్పొద్దు సాకేత్.. ఉండనీయ్'' అందామె.

అతడాశ్చర్యంగా చూసాడామె వంక.

ఒక్క క్షణం ఇద్దరి మధ్యా మౌనం.

ఆ నిశ్శబ్దాన్ని చీలుస్తూ నెమ్మదిగా అన్నాడతను ''ఏమిటివాళ కొత్తగా.. అసలు నేనే ఎప్పటినుంచో నిన్ను అడుగుదామనుకుంటున్నాను ఇలా... కానీ నువ్వేమంటావోనని భయపడ్డాను''

అతని గొంతులో సంభ్రమం.

కళ్ళల్లో ఉత్సాహం.

అతను అంటున్నదేమిటో మొదట అర్థం కాలేదామెకి. అర్థమౌతున్నకొద్దీ ఆమెకి సిగ్గు ముంచుకురాసాగింది.

తను లైటు ఆర్పొద్దన్న విషయాన్ని అతడు వేరే రకంగా అర్థం చేసుకున్నాడు.

## టాలీవుడ్ నుంచి బాలీవుడ్‌కి

**తెలుగులో ఏవో కొన్ని చిత్రాల్లో నటించి గ్లామర్‌తారగా పేరుతెచ్చుకున్న నమిత ఇప్పుడు హాలీవుడ్‌కి చెక్కేసినట్టుంది. 'మాయ' అని పేరుపెట్టిన ఓ ఇంగ్లీష్ చిత్రంలో ఈమె నటిస్తోంది. సంప్రదాయబద్ధమైన మలయాళీ అమ్మాయిగా ఇందులో కన్పించే నమిత ఈ చిత్ర కథ తనని బాగా ఆకట్టుకుందంటోంది. 'హాలీవుడ్‌కి రావడం ఎంతో హేపీగా ఉంది. పలు సస్పెన్స్ థ్రిల్లర్స్ దర్శకత్వం వహించిన ఎరిక్ మానింగ్ ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. మొత్తానికి ఈ హాలీవుడ్ ప్రయాణం నమితకి మంచి అనుభూతినిస్తుందేమో చూడాలి మరి.**



''ఇన్నాళ్ళూ దేవిగారి అందాలు వీక్షించడానికి మసక వెల్తురుతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చేది. ఇప్పుడు కళ్ళారా చూసే అదృష్టాన్ని ప్రసాదిస్తూ వరమిచ్చావ్. ఇంకా ఆలస్యం నేను భరించలేను. కదనరంగం లోకి దూకేద్దామా'' అంటూ ఉత్సాహంగా ఆమెని చుట్టేసాడు.

అతని మాటల్లో ఏదో తెలియని కవ్వింత.

తన చీర కుచ్చిళ్ళతో, జాకెట్ హుక్స్‌తో, పైట పిన్నులతో అతను పడుతున్న తిప్పలని, చేస్తున్న యుద్ధాన్నీ నవ్వుతూ గమనిస్తోంది.

ఎందుకో... అతన్ని ఆపాలనిపించడం లేదు.

కొద్దిసేపటికి అతను గెలిచాడు.

తన వంకా అలా కళ్ళప్పగించి సంభ్రమంగా చూస్తున్న అతన్ని చూస్తూ సిగ్గుపడుతూ ఎలాగో గొంతు పెగుల్చుకుని అడిగింది.

''ఏంటలా చూస్తున్నారు?''

అని.

''నేను సాధించిన విజయం ఇంత గొప్పదా అని చూస్తున్నాను''

ఆమె గుండె ఝల్లుమంది అతని మాటలకి.

''కదనరంగంలో యుద్ధనీతి ప్రత్యర్థులిద్దరికీ ఒకేలా వర్తిస్తుంది కదా?'' అన్నాడతను ఆమె వంక అల్లరిగా చూస్తూ.

అతనలా మాట్లాడుతుంటే ఆమెకి కొత్తగా వుంది.

తెలియని గమ్మత్తులా వుంది.

సిగ్గుపడుతూనే అతను చెప్పినట్లుగా చేసింది.

అతను కొండచిలువలా ఆమెని చుట్టేసాడు.

''చాలామంది ఆడవాళ్ళు వెలుతురులో శృంగారమంటే మనసులో ఇష్టమున్నా పెద్దగా ఇంట్రస్టు చూపించరు, ఎందుకో తెలుసా?'' ఆమె ఎదపొంగుల మధ్య తలపెట్టి అడిగాడతను.

''తెలీదు..ఎందుకూ?'' అడిగింది.

''వాళ్ళమీద వాళ్ళకి నమ్మకం లేక..తాము అందంగా కనిపించమేమోనన్న ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సు వల్ల.

నీకా భయం అవసరం లేదు. అందుకే ఇక నుంచీ మనం ప్రతి రాత్రీ శృంగారాన్నిలా ప్రకాశవంతం చేసుకుందాం''

''ఛీ..పొండి'' అందామె సిగ్గుగా.

''ఆడవాళ్ళు పొమ్మంటే రమ్మని అర్థమట'' అన్నాడతను మరింత ముందుకు జరుగుతూ.

అతని మాటలు వింటూంటే పూలజల్లులో తడుస్తున్నట్లుగా..యెదమీద ముత్యాలవాన కురుస్తున్నట్లుగా హాయిగా వుందామెకి.

అతన్నింకా రెచ్చగొట్టాలనిపిస్తోంది.

సముద్ర కెరటాల మీద పడుతున్న వాన చినుకుల్లా ఎంతో మనోహరంగా వున్నాయి...అతని మాటలు!

ఆ రాత్రి...ఎంతో మధురంగా అనిపించింది...ఇద్దరికీ!

★ ★ ★

మర్నాడు తనలోకేదో కొత్త ఉత్సాహం ప్రవేశించినట్లనిపించసాగింది సుధకి. చేస్తోన్న ప్రతీ పనీ ఎంతో ఆసక్తికరంగా, కొత్తగా అనిపిస్తోంది.

శృంగారంలో మొనాటనీని అంత అందంగా బ్రేక్ చేసిన తన పతి దేవుడి మీద ప్రేమ పొంగుకు రాసాగింది.

అసంకల్పితంగా చోటుచేసుకున్న ఒక చిన్న మార్పు తమకి అంతటి ఉత్సాహాన్ని ఉత్తేజాన్ని ఇవ్వగలిగిందా?!

ఆలోచిస్తుంటే ఆమెకెంతో ఆశ్చర్యంగా అనిపిస్తోంది.

సాకేత్ ఆఫీస్‌కి వెళ్ళిపోయాడు.

తనకెందుకో అతనితో వెంటనే మాట్లాడాలనిపిస్తోంది.

ఏం మాట్లాడాలి?!

వెలుతుర్లో రాత్రి అనుభవం ఎంతో అద్భుతంగా, గొప్పగా వుందని చెబితే?

అలా అనుకోగానే ఆమెకి ఎక్కడలేని సిగ్గు ముంచుకొచ్చింది. ఆ విషయం గురించి తామిద్దరూ ఇప్పటివరకూ ఎప్పుడూ మాట్లాడుకోలేదు.

అయినా తనకెందుకు సిగ్గు?

నిన్న రాత్రి అతను తనని చూస్తూ తన అందాలని పొగుడుతూ మాటల బాణాలని విసరలేదూ?

ధైర్యం తెచ్చుకుని అతని సెల్‌కి ఫోన్ చేసింది.

''హలో స్వీటీ'' అన్నాడు సాకేత్.

ధైర్యంగా ఫోనైతే చేసింది కానీ ఏం మాట్లాడాలో తెలియలేదు.

''హలో..'' అంటూ మౌనంగా వుండిపోయింది.

''ఏంటి..నిన్న రాత్రి అనుభవం పదే పదే గుర్తుకు వస్తోందా?'' గుండెఝల్లు మంది సుధకి అతని మాటలకి.

''అదేం కాదు'' అంది మొహమాటంగా.

''డాక్టర్ దగ్గరా లాయర్ దగ్గరా అబద్ధం చెప్పకూడదు.

మొగుడి దగ్గర నిజం దాచకూడదు'' నవ్వుతూ అన్నాడు.

సుధ నిశ్శబ్దంగా వుండిపోయింది.

''ఒక విషయం చెప్పమంటావా? నువ్వు పైకి చెప్పకపోయినా గత కొద్ది కాలంగా నీలో మెదులుతున్న భావాలని నేను గమనిస్తున్నాను. ఇంచుమించు నీలాగే నాకూ అనిపిస్తోంది కొన్నాళ్ళుగా..మన మధ్య మానసిక, శారీరక అనుబంధంలో చిన్నపాటి గ్యాప్. ఏదో తెలియని గ్యాప్..నా సైకాలజీ పరిజ్ఞానాన్నంతా ఉపయోగించి బాగా ఆలోచిస్తే అప్పుడర్థమయింది నాకు..ఆ గ్యాప్ ఏమిటో!

కమ్యూనికేషన్ గ్యాప్!

అన్ని విషయాలనూ ఎంతో ఓపెన్‌గా చర్చించి, మన అభిప్రాయాలనీ, ఇష్టాయిష్టాలనీ ఒకరికొకరం నిర్మొహమాటంగా చెప్పుకోగలిగిన మనం శృంగారం విషయానికి వచ్చేసరికి మాత్రం పెదవి విప్పి మాట్లాడుకోలేకపోతున్నాం!

అందుకే అది మన మధ్య నిశ్శబ్ద యుద్ధమౌతోంది.

మాటల్లేని మూగ సినిమాలా వుంటోంది.

నీ అనుభూతి నీదే..నా అనుభవం నాదే అవుతోంది. ఇద్దరం కలిసి అనుభూతి చెంది, ఒకరి ఆనందాన్నింకొకరితో 'పంచుకోవడం' అన్న ముఖ్యమైన విషయాన్ని మనం విస్మరిస్తున్నాం.

అందుకే ఆ అనుభవం అసంపూర్ణమౌతోంది...''

అతని విశ్లేషణని ఆశ్చర్యంగా వింటోందామె.

''నీకో విషయం తెలుసా..ఏళ్ల తరబడి కాపురం చేసిన భార్యాభర్తలు కూడా ఆ విషయంలో ఒకరి అనుభూతికి మరొకరితో పంచుకోవడానికి మొహమాట పడుతూ మౌనంగా వుండిపోతున్నారుట. ఏదో పుస్తకంలో చదివాను.

మనం అలా కాకూడదనే నిన్న రాత్రి మొట్టమొదటి సారిగా మౌనాన్ని ఛేదిస్తూ నా గొంతు విప్పాను.

నా ఆలోచనా, నా అనాలిసిస్ తప్పుకాదని రుజువు చేస్తూ ఇప్పుడు నువ్వు ఫోన్ చేసావు''

ఒక్కసారి ఉలిక్కిపడింది సుధ.

''మాట్లాడవేం?'' అన్నాడు సాకేత్.

ఆలోచనల్లోంచి తేరుకుని మెల్లగా అందామె.

''మాట వెండి అయితే మౌనం బంగారం అంటారు.

కానీ ఈ విషయంలో మాట కూడా బంగారమే!

భార్యాభర్తల మధ్య శృంగారం వెన్నెల విహారమైతే మాటలు ఆ విహారంలో కురిసే ముత్యాల జల్లులు..''

''వెన్నెలంటే గుర్తొచ్చింది..ట్యూబ్ లైటు వెలుగుకన్నా వెన్నెల వెలుగు ఇంకా బావుంటుంది.

ఇవాళ పౌర్ణమి అనుకుంటాను. మన పక్కలు డాబా మీదే..'' అంటూ అతను రెచ్చిపోతుంటే...

''చాల్లే ఊరుకోండి..'' అనలేదు సుధ!

☆

